# విజ్ఞానంతోనే వికసించు జగత్తు...

పల్లవి : విజ్ఞానంతోనే వికసించు జగత్తు
పసి పిల్లల చదువే దానికి విత్తు ..2..

చరణం: లేగ దూడ గంతులు పసిడి పూల కాంతులు
గాలి తరగ పిలుపులు సెలయేటి అలల మెరుపులు ..లేగ దూడ..
ప్రకృతిలో అణువణువూ పసిపిల్లల అమ్మ ఒడి ..2..
ఆ ప్రేమను పంచాలి పిల్లలకు చదువుల బడి
పిల్లలకు చదువుల బడి ..విజ్ఞానంతోనే..

చరణం: చిన్న చిన్న చేతులతో మోయలేని బరువులతో
పసి పిల్లల మనసుల్లో గాయాలై రగిలితే ..చిన్న చిన్న..
ప్రమాదాల కోరల్లో బాల్యం బలియై పోతే ..2..
భావి భారతి ఆశల బాల్యం ఇంకెక్కడిది
బాల్యం ఇంకెక్కడిది ..విజ్ఞానంతోనే..

చరణం: దేశమేదైనా కాలం ఏదైనా
చెప్పే చదువేదైనా బాల్యమొక్కటే ..దేశమేదైనా..
పూవు వంటి పసి ప్రాయం వసి వాడి పోకుండా ..2..
కాపాడే బాధ్యత మన అందరిది
మన అందరిది ..విజ్ఞానంతోనే..

చరణం: పాఠమే పాటగా చదువే ఒక ఆటగా
గురువే విద్యార్థికి చక్కని నేస్తంగా ..పాఠమే..
మనసును మురిపిస్తే బాధను మరిపిస్తే ..2..
తరగతి గదులే రేపటి తరగని నిధులు
తరగని నిధులు ..విజ్ఞానంతోనే..

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com